

# నవభూమి

## పాలమూరు

అనుబంధం

07 ఏప్రిల్,2025 సోమవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## శ్రీ సీతారామస్వామి కల్యాణానికి పట్టు వస్త్రాలు

# సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



**ఇటిక్యాల :** శ్రీరామనవమి ఉత్సవాలు నాగర్ కర్నూల్ జిల్లాలో ఆదివారం కన్నుల పండువగా జరిగింది. జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి (%మీూా =ఖయివంష్త్ర =వుుుఎ%) , సరితా దంపతులను, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిని ( %మీూజ ఋఖఎశీఖుతీ =వుుుఎ%) ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ అర్చక బృందంతో వేదమంత్రచరణల మధ్య క్రతువులు నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు కూచూకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు నాగర్ కర్నూల్ ప్రాంత ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, సుభిక్షంగా విరిజిల్లాలని ఆయన కోరారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు అందజేశారు. కాలనీ మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్ సునీత, కొండూరు విజయభాస్కర్,లలిత దంపతులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో అర్చక బృందం కందడై శ్రీనివాసచార్యులు, చక్రవర్తి శ్రీనివాసచార్యులు, కరుణ శ్రీ విజయలక్ష్మి పద్మమ్మ వెంకట్రామన్, వేణుగోపాల్, మాడభూషి అజయ్ కుమార్ శర్మన్, శ్రీనివాసచార్యులు, హకీం సుదర్శన్, ఆకారపు విశ్వనాథం, ఎలిమే ఈశ్వరయ్య, అర్థం రవీందర్, శ్రీనివాసులు, మన్నెపురెడ్డి, మున్నూరు సంఘం అధ్యక్షులుతీగల సుభాష్, కార్యదర్శి పాలమూరు సతీష్, మున్నూరు సంగం యువత సభ్యులు, ఓం రక్ష కోలాట సభ్యులు, వివిధ మహిళా సంఘాలు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి భూతప్పూర్ : శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. ఆదివారం శ్రీరామనవమి వేడుకలను సొంత గ్రామం అన్నసాగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో శ్రీరాముడు ఒక ప్రత్యేక దైవంగా భావిస్తారని తెలిపారు. రామాయణం భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలన్నీ అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా స్వామివారి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకుడు పవన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, గ్రామస్తులు ఆల శ్రీకాంత్ రెడ్డి, ఖాజా, రాజారెడ్డి, షాకీర్, వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఊరుకొండలో.. ఊరుకొండ మండల పరిధిలో ఆదివారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్య చంద్రారెడ్డి , సభ్యులు సత్యనారాయణ రెడ్డి , అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఇటిక్యాలలో వైభవంగా రాములోరి కల్యాణం..ఇటిక్యాల మండంలో బీచుపల్లి క్షేత్రంలోని కోదండ రామాలయంలో సీతారామ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేద పండితులు సుదర్శన్ నారాయణ్ శిష్యబృందం స్వామి వారి కల్యాణ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కుషా, డీఎస్పీ మొగిలయ్య వేడుకలను తిలకించారు.



## సనాతన ధర్మానికి

# ప్రతిరూపం భారతదేశం



**మూసాపేట, ఏప్రిల్ 06 :** సనాతన ధర్మానికి ప్రతిరూపమే భారతదేశం అని అంబుత్రాయ పీఠాధిపతి శ్రీ శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామీజీ చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలోని తుంకినిపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి స్వామీజీతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ.. సాక్షాత్తు పరిష్కారమని అవతారమే శివాజీ అని చెప్పారని అన్నారు. శివాజీ విగ్రహం ఏర్పాటు గ్రామానికి పట్టిన దరిద్రం మొత్తం పోయిందని చెప్పారు. దైవ కార్యక్రమాల్లో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని సనాతన ధర్మాన్ని కాపాడాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు ఎదుటి వారిని గౌరవించి మన గౌరవాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. అలాంటి స్వామీజీలకు పార్టీలకు ఎలాంటి సంబంధం వల్ల ఉండవని హిందుత్వాన్ని కాపాడాలని తపనతోనే ఉంటామన్నారు. ప్రజలు కూడా ఆ దిశగా పార్టీలకు అతీతంగా హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. తోటి వారికి సహాయం చేస్తూ మంచి సమాజాన్ని నిర్మించాలని ఆయన కోరారు. అనంతరం విగ్రహావిష్కరణ చేశారు.

# అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు



## పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం

### రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు



**వనపర్తి ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి):** పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో రేషన్ షాపులో అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఆదివారం రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాపనపల్లి రమేష్,ఎస్సీ సెల్ నాయకులు ధారపోగు వెంకటేష్, బెరికి లక్ష్మణ్,పిట్ట రాములు,దాది శేఖర్,ఆటో బాలస్వామి,బండమీది లక్ష్మన్న,పిట్ట నాగేంద్రం, గోవిందు,దేవర్ల బుచ్చన్న, గట్టన్న,డీలర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పశు బల్ల ప్రదర్శన పోటీలను ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

## గ్రామాలలో నిర్వహించే పశు బల ప్రదర్శన పోటీలతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుంది

### గెలుపు ఓటములు సహజం

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల పరిధిలోని శాఖాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన పశు బల ప్రదర్శన పోటీలను ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే ఈ పశు బల ప్రదర్శన పోటీలతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎంతో ప్రేమతో పశు వులను పోషించే పశుపోషకులను ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. గెలుపు ఓటములు సహజమని ఓడిపోయిన పోటీదారులు బాధపడకుండా లోపాలను సరి చేసుకొని మరో పోటీలో విజయం సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు

- పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు
- బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు
- రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి):** భార్యాభర్తల అనుబంధానికి, అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గోపాల్ పేట్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి కళ్యాణం చేయించారు. మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

























## రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

### విద్యార్థులకు తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే తర్ఫీదునిస్తూ ఉన్నత చదువులు చదివిస్తే జాతీయ

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి):** ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో 99 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన శాఖాపురం గ్రామ విద్యార్థి ఆకాశం ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే తర్ఫీదునిస్తూ ఉన్నత చదువులు చదివిస్తే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,సురేందర్ గౌడ్, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ రామనవమి ఉత్సవాలు

**వనపర్తి ఏప్రిల్ 06(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు మండల కేంద్రంలో 12వ వార్డులోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో, వీరంపేట ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామ నవమి పండుగ సందర్భంగా సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు హరిశంకర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,శివ సాయి, పెద్ద రాములు, వడ్డే అంజి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

